# సత్సంగ సంకలనం

**బీరం మస్తాన్ రావు , 'ధ్యాన మస్తాన్ - సినీ దర్శకుడు'** **అభిప్రాయం**

కేకలతూరి క్రిష్ణయ్య గారు బహుముఖ ప్రజ్ఞాశాలి. కావలసినంత జీవితాను భవం, లెక్కకు మించిన గ్రంథపఠనానుభవం, బహుదేశాల పర్యటాను భవం, యోగా, ధ్యానం, ఆయుర్వేదం, వాస్తు ఇలా ఎన్ని విషయాలలోనో ప్రవేశమే కాదు, పండితుడు కూడా. వెయ్యేలా? ఓ భారతీయ మేధావికుండవలసిన లక్షణాలన్నీ ఉన్న సంపూర్ణ మానవుడీయన.

పూర్వపు మహాగ్రంథాల నుండి ఎన్నో విషయాలను ఎత్తి చెబుతూ, సామాన్య మానవు డికి కష్ట సాధ్యమైన విషయాలను కూడా అతి తేలిగ్గా 'యింతేనా!' అనుకునేట్లు చెప్పడమే కాదు, అందరూ ఆచరించి తరించేలా వ్రాశారు ఈ గ్రంథాన్ని.

ఇన్ని విషయాలను ఈయెనలా బోధించ గలుగుతున్నాడు? అనుకునే నాలాంటి వాళ్ళ సందేహాలను తీర్చడానికే అనుకుంటా - పుస్తకం మొదట్లోనే ఆయన నిజ జీవితాన్ని మన కళ్ళ ముందు పరిచాడు. అదొక అద్భుతమైన జీవన పోరాటం. అంతేకాదు నీతిగా నిజాయితీగా ప్రవర్తిస్తూ విజయ పథాన్ని అధిగమించిన 'మహా కర్మ వీరుడు' ఈయన నిజ జీవితంతో పాటు, ప్రారబ్ధ కర్మ నుండి అధిగమించ డానికి వజ్ర సంకల్పంతో ముందుకు సాగి వికలాంగులందరికీ, ఆదర్శ స్త్రీ మూర్తిగా నిలిచిన 'శ్రీమతి సుధా చంద్రన్' జీవితాన్ని కూడా వివరించి అందరినీ ఉత్సాహ పరిచారు ఈ గ్రంథంలో.

ఈయన వృద్ధాప్యంలో కూడా విశ్రాంతి లేకుండా తాను జీవితంలో తెలుసుకున్న ప్రతి మంచి విషయాన్ని తన జీవితానుభవాలను పదిమందికి తెలియజేయడం కోసం గ్రంథాలు వ్రాస్తూ మనందరికీ ఆదర్శవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు.